## ధరణిని ఉండాల్సిందే..



కాంగ్రెస్ అధికారంలోనికి వస్తే పట్వారీ పెత్తనం వస్తది. ధరణిని తీసేయద్దు. ధరణినే ఉండాల్సిందే.. దీంతో భూములకు రక్షణ.. కాంగ్రెస్ ధరణిని తీసివేస్తామనడం సరియైనది కాదు. కేసీఆర్ వచ్చినంక భూమి సమస్యలు తీరినయ్. ఇన్నేండ్లు ఏ ముఖ్యమంత్రి చేయని పని సీఎం కేసీఆర్ చేసింద్రు. ఎట్లాన్నటే ఎప్పుడో భూములు కొని అప్పుడు తెల్లపేపర్ మీద రాసుకున్న వాటికి సాదాబైనామ పేరిట పట్టాదారు పాసుబుక్కులు ఇచ్చింద్రు. దీంతో రైతులకు భూమిపై హక్కు వచ్చింది. దీంతో రైతుల భూములు ఎవ్వరి వారికే ఉన్నయ్. ఈ ధరణి పేరిట ఎక్కింది ఎవ్వరు కూడా తీసేసే అవకశం లేదు.. ధరణి రాకముందు పట్టా చేసుకోవాలంటే పట్వారీ దగ్గరికి పోయేది. తిరిగి తిరిగి యాష్టకచ్చేంది. ఇప్పుడు ఆ తిరుగుడు తప్పింది. మన కండ్ల ముందే భూములను రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.. ఒక వేళ ఏమైన అక్కర కోసం భూమిని అమ్ముకోవాలన్నా ఒక్క పది నిమిషాల్లో భూములను అమ్ముకోవచ్చు ఈ ధరణి ద్వారా.

**-చల్లా యాదవరెడ్డి, రైతు, ధర్మసాగర్**

## కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ కష్టాలే..



కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ కరెంట్‌కు కష్టాలే వస్తయ్. కరెంట్ మీద వాళ్లు ఒక్కరు ఒక్కో తీరుగా మాట్లాడుతున్నరు. కర్ణాటక రాష్ట్రంలేమో మూడు గంటలు కరెంట్ ఇస్తున్నం సరిపోతుందని అంటున్నరు. రేవంత్ రెడ్డినేమో అమెరికాకు వెళ్లి అక్కడ తెలంగాణలో మూడు గంటలు కరెంటు ఇస్తే సరిపోతుందని చెప్పారు. అంటే ఆ పార్టీ వాళ్లు ఒక్క మాట మీద ఉండడం లేదు..ఇగా అధికారంలోనికి వస్తే అస్సలు కరెంటు ఎన్ని గంటలు ఇస్తారో వారికే తెలియదు. వాళ్లకు కరెంటు మీద పూరిగా అవగాహన లేదు.. రైతులను పట్టించుకోరు. వాళ్లు పాలించిన పాలనలో రాష్ట్రంలో కరెంట్ కష్టాలు ఉండేవి. ఇప్పుడు మాత్రం కేసీఆర్ రైతులకు సరిపోయే కరెంట్ ఇస్తుంద్రు. అది 24 గంటలు ఇస్తుంద్రు. తెలంగాణ వచ్చిన తర్వాత నుంచి ఇప్పటి వరకు కరెంట్‌కు ఎలాంటి ఆటంకాలు లేవు. అంతే కాకుండా ఏ గ్రామానికి ఆ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి అక్కడే కాంటలు పెడుతున్నరు. అక్కడే ధాన్యం అమ్ముకుంటున్నం.

**-డబ్బెట సాంబరాజు, రైతు, నారాయణగిరి**





సమావేశంలో పాల్గొన్న జడ్పీటీసీ వంశీధర్‌రెడ్డి

## మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవాలి

లింగాలఘనపురం : మహిళలు సమాజంలో ఆర్థికంగా నిలదొక్కుకోవాలనే ఉద్దేశంతోనే కుట్టు శిక్షణ కార్యక్రమం చేపట్టినట్లు గుడి వంశీధర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని బండ్లగూడెంలో పీఎస్‌ఆర్ (పోచంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి) ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన కుట్టుశిక్షణ బుధవారం నిర్వహించిన కార్యక్రమంతో ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు ఈ శిక్షణతో పాటు, శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు కుట్టు మిషన్‌ను కూడా పోచంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి ఫౌండేషన్ ద్వారా అందించనుందన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున కుట్టు మిషన్లను పంపిణీ చేయలేక పోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాటం విజయకుమార స్వామి, బీఆర్‌ఎస్ నాయకులు దూసరి గణపతి, కత్తుల శ్రీపాల్ రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, కుంటి పెదనర్సయ్య, చిన్న నర్సయ్య, వట్టిపెల్లి సంపత్, కొత్తకొండ గంగాధర్ పాల్గొన్నారు.


**PUBLIC NOTICE**

Under the intructions of my client M/s. Shriram Finance Limited Warangal-2 Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Manda Ramesh S/o Narsaiah Resident of H.No. 5-20, Pasaragonda Village by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agree-ments, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 5 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

House with open place bearing H.No. 36-2-40/1/A/1 admeasuring to an extent of 150.00 Sq.yds equivalent to 125.41 Sq.mts in Sy.No. 92/H/1/1/1/1/1/1/2 after Nala bifurcated as Sy.No. 92/H/1/1/1/1/1/1/2/2 situated at Dharmaram Village of Geesugonda Mandal and Warangal city and district, within the limits of GWMC, Warangal and SRO Warangal Fort is bounded by East: Open land of Udari Samba, West: Land of Donor, North: 30 Fts wide Road, South: Land of Ankeshwarapu Laxminarayana.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117

**PUBLIC NOTICE**

Under the intructions of my client M/s. Shriram Finance Limited Warangal-2 Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Mohammad Shakeel S/o Mohammad Hyder Resident of H.No. 19-10-393, Shambhunipet by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agree-ments, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 5 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

House with open place bearing Municipal H.No. 19-10-393/2 to an extent of 157.88 Sq.yds or 132.00 Sq.mts situated at Shambhunipet, Rangashaipet, Warangal city and district, within the limits of GWMC, Warangal and SRO Warangal Fort is bounded by East: 10fts wide CC Road, West: House of Amjad, North: Open plot of Habeeb, South: H.No. 19-10-393 (Part) allotted to third party.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117


## కడియంను కలిసిన బీఆర్‌ఎస్ నాయకులు

రఘునాథపల్లి నవంబర్ 22 : స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరిని జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు బుధవారం హనుమకొండలోని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విజయ్ పలువురు నాయకులతో కలిసి కడియంకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. అనంతరం విజయ్ మాట్లాడుతూ కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపించుకునేందుకు మార్కెట్ కమిటీ డైరెక్టర్స్, బీఆర్‌ఎస్ నాయకులు కలిసి కడియం గెలుపు కోసం పనిచేస్తామని కడియంకు హామీ ఇచ్చిన్నట్లు విజయ్ తెలిపారు. కడియంను కలిసిన వారిలో నూనెముంతల యాక స్వామి, మాల్ల రాజు, శివరాత్రి రాజు, శెవెల్లి మధు, బాల మల్లేశం, రవి, సృజన్‌కుమార్, బాల రాజు, రాజు పాల్గొన్నారు.

# తండాలను జీపీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే

- తండాల సమగ్రాభివృద్ధికి నావంతు కృషి చేస్తా
- ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా
- బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి , ఎమ్మెల్సీ శ్రీహరి

జఫర్‌గఢ్, నవంబర్ 22 : తెలంగాణలోని గిరిజన లంబాడి తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి బుధవారం అన్నారు. మండలంలోని రేగడితండా శివారు కేజీతండా, టీబీతండా, దుర్గ్యా తండా శివారు కస్నాతండా, ఏబీతండా గ్రామాల్లో కడియం శ్రీహరి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ మాతండాల్లో మా రాజ్యం నినాదాన్ని అమలు చేసిన ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. సీఎం కేసీఆర్ తండాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేశారన్నారు. నూతనంగా ఏర్పడిన గ్రామ పంచాయతీలకు నూతన భవనాల నిర్మాణాలకు మంజూరు చేసినట్లు తెలిపారు. తండాల్లో ప్రధాన వృత్తి అయిన వ్యవసాయనికి 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇస్తున్న ఘనత బీఆర్‌ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. స్టేషన్ ఘణపూర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సీఎం కేసీఆర్ తనకు అవకాశం ఇచ్చారని, మీ అందరి ఆశీర్వాదంతో ఎమ్మెల్యేగా తనను నిండు మనస్సుతో దీవించాలని శ్రీహరి అభ్యర్థించారు. నిండు మనస్సుతో ఆశీర్వదిస్తే గ్రామాలకు అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు భూక్యా పార్వతీ, బానోత్ తుల సమ్మ, దేవీ, ఎంపీపీ రడపాక సుదర్శన్, జడ్పీటీసీ ఇల్లందుల బేబీ, పీఏసీఎస్ చైర్మన్ కర్ణాకర్‌రావు, మార్కెట్ చై ర్మన్ గుజ్జరి రాజు, వైస్ ఎంపీపీ కొడారి కనుకయ్య, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు జయపాల్‌రెడ్డి, జిల్లా నాయకు లు అన్నం బ్రహ్మారెడ్డి, రాజేశ్‌నాయక్, పెద్దిరెడ్డి, వెంకటస్వామి, మోహన్‌రావు, మండల నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం

### విపక్షాలకు దిమ్మతిరగాలి..

లింగాలఘనపురం: నియోజకవర్గంలో ఈ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు లభించే ఓట్ల మెజార్టీ చూసి, విపక్షాలకు దిమ్మతిరగాలని స్టేషన్‌ఘన్‌పూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి కార్యకర్తలకు పిలుపు నిచ్చా రు. లింగాలఘనపురం మండల టీడీపీ అధ్యక్షుడు నీలం భిక్షపతి ఆ పార్టీకి రాజీనామా చేసి, స్టేషన్‌ఘన్‌పూర్‌లో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో కడియం సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ వారం రోజులే కీలకమన్నారు. విపక్షాలు ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు ప్రయత్నిస్తారన్నారు. వాటిని కార్యకర్తలు కంటి మీద కునుకు లేకుండా తిప్పి కొట్టాలన్నారు. బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గవ్వల మల్లేశం, మాజీ జడ్పీటీసీ కిష్టయ్య, బీఆర్‌ఎస్ మాజీ మండలాధ్యక్షుడు వీరన్న, నాయకులు కామిడి రమేశ్ పాల్గొన్నారు.

# కడియంను భారీ మెజార్టీతో గెలిపించాలి



చిల్పూరు : ఇంటింటా ప్రచారం చేస్తున్న జడ్పీ చైర్మన్

చిల్పూరు, నవంబర్ 22 : మండలంలోని కొండాపూర్, శ్రీపతిపల్లి, లింగంపల్లి గ్రామాల్లో బుధవారం జిల్లా పరిషత్ చైర్మన్, పార్టీ అధ్యక్షుడు సంపత్‌రెడ్డి, జిల్లా గ్రంథాల చైర్మన్ ఎడవెల్లి కృష్ణారెడ్డి. గడప గడపకూ బీఆర్‌ఎస్ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరిని లక్ష మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బూత్ క్లస్టర్ల నియోజకవర్గ కో ఆర్డినేటర్ పోలెపల్లి రంజిత్‌రెడ్డి, ఉద్దెమారి రాజ్‌కుమార్, గ్రామ అధ్యక్షుడు గాలి ప్రవీణ్, పల్లపు శ్రీనివాస్, రచ్చ రవీందర్, సర్పంచ్‌లు రజితా రవీందర్, రవీందర్, ఎంపీటీసీ ఐల్లమ్మాఎల్లయ్య, మాజీ మండలాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రమేశ్, మార్కెట్ డైరెక్టర్ హరీశ్, బీఆర్‌ఎస్ నాయకులు తిరుపతి, వెలిశాల కనుక్య, ప్రకాశ్, నర్సింహులు, పోచయ్య, రాజబాబు, కిట్టయ్య, రాజయ్య, రాజయ్య, రవి, అశోక్ పాల్గొన్నారు.

### కడియం శ్రీహరికే తమ మద్దతు

చిల్పూరు : ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి శుభాకాంక్షలు తెలిపిన పల్లగుట్ట గౌడ సంఘం నాయకులు.. బుధవారం హ నుమకొండలోని కనకదుర్గ కాలనీలోని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి నివాసంలో చిల్పూరు ఆలయ చైర్మన్ పోట్లపల్లి శ్రీధర్‌రావు, పల్లగుట్ట గౌడ సంఘం అధ్యక్షుడు చిర్ర నాగరాజు ఆధ్వర్యంలో పల్లగుట్ట గౌడ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభా కాంక్షలు తెలిపారు. అనంతరం పల్లగుట్ట గౌడ సంఘం నాయకులు కడియంకు మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ గౌడ సం ఘం జనగామ జిల్లా అధ్యక్షుడు రాజుగౌడ్, ఉప్ప సర్పంచ్ శ్రీను, పల్లగుట్ట గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

### కడియంకు మద్దతు..

ధర్మసాగర్, నవంబర్ 22: స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి మండలంలోని పలు గ్రామాలకు చెందిన గౌడ సంఘం కమిటీలు మద్దతు ప్రకటించారు. ఆయనను బుధవారం హనుమకొండలోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన తర్వాత నుంచి గౌడ కులస్తులకు చేసి, మంచిని గుర్తించి కడియంకు మద్దతు తెలుపుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ నెల 30న నిర్వహించనున్న ఎన్నికల్లో ఆయన కారు గుర్తుకు ఓట్లు వేయిస్తామని తెలిపారు. దీంతో ఆయన హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ గౌడ సంఘం జేఏసీ నాయకులు బత్తిని రాజ్‌కుమార్ గౌడ్, కునూరు రాజు గౌడ్, కొతి సాంబరాజు గౌడ్, మాచెర్ల రమేశ్ గౌడ్, దంతూరి చంద్రశేఖర్ గౌడ్, మాచెర్ల సదానందం, కుమారస్వామి, రాజు ఆయనను కలిసిన వారిలో ఉన్నారు.


**PUBLIC NOTICE**

Under the intructions of my client M/s. Shriram Finance Limited Warangal-2 Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Bodige Chittibabu S/o Yella Goud Resident of H.No. 1-77, Shapur Village by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agree-ments, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 5 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

The part of open plot No. 21 & 22 admeasuring 233.33 Sq.yds equivalent to 195.00 Sq.mts in Sy.No. 481 & 484 of Urus Revenue Village, Khila Warangal Mandal, and Warangal District within the limits of GWMC, Warangal and SRO Warangal Fort is bounded by East: 30fts wide CC Road, West: Plot No. 23, North: Part Open Plot No. 21 & 22, South: 15fts Wide Road.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117

**PUBLIC NOTICE**

Under the intructions of my client M/s. Shriram Finance Limited Warangal-2 Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Mohammed Majeed S/o Late Mohammed Mounuddin Resident of H.No. 14-4-49/1, Mandi Bazar by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agree-ments, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 5 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

All that piece and parcel of the M. Tiled Roof House property together with opoen place bearing GWMC H.No. 14-4-49/1 (New), 14-4-49 (Part Old) (PTIN No. 1116100919) admeasuring to an extent of 77.34 Sq.yds or equivalent to 64.66 Sq.mts including M.Tiled Roof plinth area 634.00 Sq.fts situated at Mandi Bazar, Warangal City Mandal and District within the limits of GWMC village and SRO Warangal Urban is bounded by East: H.No. 14-4-183 of Ayesha Begam, West: H.No. 14-4-49 of Pallimera Shakeel Ahmed, North: School Ground, South: 13fts wide Road.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117

**PUBLIC NOTICE**

Under the intructions of my client M/s. Shriram Finance Limited Warangal-2 Branch. I issue the following notice to general public. My client intends to grant Loan to Akarapu Archana W/o Sudhakar Resident of H.No. 16-4-1039/1, Shivanagar by keeping the below mentioned property as security by way of Registered Mortgage. As such if any one have any claims changes, Mortgages, Sale Agree-ments, Court Attachments, Court Disputes etc., shall be informed to the address mentioned below in writing within 5 Days from the date of this notice. Other wise later objections will not bind my client in this regard.

**SCHEDULE OF THE PROPERTY**

Open plot situated at Sthambhampally Village, in Sy.No. 461/C, within the Grampanchayath Board Sthambhampally, mandal Geesugonda, District Warangal, within the Registration District Warangal, and Jurisdiction of Sub-Registrar Warangal (Rural), The total area of the open plot measuring to 256.66 Sq.yds, equivalent to 214.59 Sq.mts or plot no.15. There is no Structure of house in the said sold plot, there is no nearest house, and it is not covered by any ward and block, Bounded by East: 30fts wide Road, West: Plot No. 18, North: Plot No. 16, South: Plot No. 10.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram,
HANAMKONDA, Warangal. Cell: 9849365117